**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : సెప్టెంబర్ 23, 2016.

# వర్ష బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవాలి.

గత 3,4 రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు జలమయ్యాయి. తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

గుంటూరు జిల్లా పల్నాడు ప్రాంతంలో పూర్తిగా జన జీవనం స్తంభించిపోయింది. రోడ్లు, రైల్వేట్రాకులు కొట్టుకుపోయాయి. ఆకస్మికంగా వరద రావడంతో ఇంటిలోని నిత్యావసర వస్తువులన్నీ నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు పునరావాస కేంద్రం కూడా ఏర్పాటు చేయలేదు. వెంటనే పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ముంపు ప్రమాదం పొంచి వున్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత ప్రజలకు బియ్యం, పాలు, పప్పులు, కిరోసిన్, వంటి నిత్యవసర సరుకులు ఉచితంగా ఇవ్వాలి.

ప్రజలను ఆదుకోవడానికి సహాయ చర్యల్లో పాల్గొనాలని పార్టీ కార్యకర్తలను కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి